**'వ్యసనానికి బానిస' అయిన హిప్పీ జూలియో ఇరవై యేళ్ళకే భౌతిక సుఖాలు అన్నీ అనుభవించానని వెలుగు కావాలంటాడు. ఏమిటా హిప్పీ కల్ట్?**

"ఒరేయ్ రామ్ పల్లెటూరి బైతులా దిక్కులు చూస్తూ నడుస్తావేమిటోయ్. మనం వున్నది హైదరాబాద్‌లో కాదు-యిది లండన్. ఉయ్ ఆర్ ఫారినర్స్ హియర. మెయిన్‌టైన్ డిగ్నిటీ"

గోవిందు మాటలు నాకు విన్పించాయి. అయినా నా దృష్టి ఆ సినిమా వాల్‌పోస్టర్ మీదినుంచి మరలలేదు.

"HAIR".

రాబర్ట్ స్టిగ్‌వుడ్ సమర్పించిన మైకేల్ బట్లర్ ప్రొడక్షన్స్‌వారి "హెయిర్." హిప్పీల కల్చర్ యితివృత్తంగా గల సినిమా. రాక్ మ్యూజికల్. గోల్డ్‌మేన్ డెకామోట్ సంగీతం సమకూర్చేడు. జెరూమ్ రాగ్నీ, జేమ్స్‌రాడ్‌లు గీత రచనలు చేసేరు. టామ్ ఓ హోర్‌గన్ దర్శకత్వం వహించిన ఆ సినిమాను గురించి నేనెంతో విన్నాను. చూడాలన్న కోరికను చంపుకోటం ఎలా?

"గోవిందూ ఆ పిక్చర్ చాలా బాగుంటుందిరా. చూద్దాంరా"

"నీకేమన్నా పిచ్చా! రేపు మనకి సెమినార్ వుంది. పేపర్స్ ప్రిపేర్ చేయవద్దూ?"

బ్రిటిష్ డ్రామా లీగ్‌లో స్టేజ్‌ప్రొడక్షన్‌లో శిక్షణ నిమిత్తం గోవిందు, నేనూ లండన్ వచ్చాము. ఇండియన్ వై. యమ్. సి. ఏ లోమా బసశిక్షణఅయిపోవస్తున్నది కానీ యింతవరకు లండన్‌లో ఏ కొత్త అనుభవాన్నీ పొందలేదు. నాటక రంగానికి సంబంధించిన ఏ కొత్త విషయాలనీ నేర్చుకోలేదు. ఏది చేద్దామన్నా గోవిందుకు అభ్యంతరమే.

"ఒరేయ్ మనం బ్రిటన్‌కు అతిథులం. భారతదేశ గౌరవాన్ని ఈ గడ్డమీద నిలపాల్సిన బాధ్యత మనమీద వుంది. మర్చిపోకు" ఏది చేద్దామన్నా ఆ బ్రహ్మాస్త్రాన్ని వుపయోగించి ఆపేవాడు.

గోవిందుకు కొన్ని అలవాట్లు వున్నాయి. తాగుడు. అమ్మాయిలు వుంటే వాడికి యింకే అనుభవాలు అక్కర్లేదు. తనకి కావలసింది రహస్యంగా సంపాదించుకొనే తెలివితేటలున్నాయి.

కానీ నేను అలవాట్లకు బానిసను కాను. ఎప్పుడో కొత్తకొత్త అనుభవాలను కోరుకొంటుంటాను. కొత్త విషయాలను నేర్చుకోవాలన్న దుగ్ధ జాస్తి. కళాకారుడి అనుభవాలలో వైవిధ్యం వున్నప్పుడే అతని కళా సృష్టిలోనూ వైవిధ్యం గోచరిస్తుందని నా నమ్మకం.

హిప్పీ కల్చర్ అప్పట్లో ప్రాచుర్యాన్ని పొందుతోంది. దేశ దేశాలకీవిస్తరిస్తోంది. హిప్పీల జీవిత విధానాలని గురించి ఎన్నెన్నో కథలు ప్రచారంలో వున్నాయి. వాళ్ళు వాడే డ్రగ్స్‌ను గురించికూడా ఎన్నో కథలున్నాయి. కానీ యివేవీ అప్పటికి భారతదేశానికి— అందునా ఆంధ్రప్రదేశ్‌దాకా రాలేదు. అంచేత అదేమిటో తెల్సుకోవాలన్న కోరిక నాకు బలంగా వుంది.

"సినిమాచూడటం పెద్దనేరంకాదోయ్. మన యిద్దరి సెమినార్ పేపర్లుకూడా నేనే తయారుచేస్తాలే. సినిమాకి పోదాంపద" అంటూ గోవిందును వొప్పించి సినిమాకు లాక్కువెళ్ళేను.

* * *

ఇంటర్మిషన్‌లో నాకు రెండోవెపు కూర్చున్న ఓ హిప్పీతో పరిచయం అయింది.

సౌత్ అమెరికానుంచి టూరిస్టుగా వచ్చాడతను. ఇరవై ఏళ్ళుంటాయి. అతని పేరు జూలియో మాంజో.

తనని తను పరిచయం చేసుకొని హిప్పీలను గురించి పొగిడేడు అతను. ఆ తర్వాత నా దేశం యిత్యాది వివరాలు మెచ్చుకొని హిప్పీలను గురించిన నా అభిప్రాయాన్ని అడిగేడు.

ఏం చెప్పను? కాని అయిదు నిముషాలు అతనితో మాట్లాడేక హిప్పీలపట్ల నా వుత్సాహం పెరిగింది. వారి అలవాట్లు, ఆచార వ్యవహారాలపట్ల వుత్సుకత ప్రబలింది.

సినిమా చూస్తుండగా యెన్నెన్నో ఆలోచనలు....కోరికలు!

"డిడ్‌యూ యెవ్వర్ యెన్‌జాయ్ ది పిల్మ్?" సినిమాలో ఓ యువకుడు ఓ యువతిని అడుగుతున్నాడు. ఆ ప్రశ్న నన్నే జూలియో అడుగుతున్న భ్రమ కలిగి "నో" అన్నాను.

"వాట్ బోయ్? ఏదో ఆలోచిసున్నావ్? నీలో కోరికలు కలుగుతున్నాయ్‌కదూ? డోన్ట్ సప్రెస్ దెమ్" అతను నా కోరికలకు హుషారిచ్చాడు.

సినిమా అయిపోతుండగా నా కోరికను జూలియోతో చెప్పేను.

"ఒక పౌండ్‌తో స్వర్గానికి వెళ్తావ్. బోలెడంత థ్రిల్. ఐ విల్ ఎరేంజ్. ఒక పౌండ్ యిప్పుడు నాకిచ్చి రేపు సాయంకాలం హైడ్ పార్కు దగ్గరికి రా. మరో ముఖ్య విషయం. హెవీఫుడ్ తీసుకొనిరా. ఖాళీ కడుపుమీద డ్రింక్ తీసుకోటం మజా. కానీ యిది అలా కాదు. యా!"

నేను రహస్యంగా ఓ పౌండ్ జూలియో చేతిలో పెట్టేను

"ఆ హిప్పీగాడితో రహస్య మంతనాలు చేస్తున్నావ్. ఏమిటి కథ?" రాము కెళ్తుండగా అడిగాడు గోవిందు.

నా కోరికను నేను రేపు సాయంకాలం పొందబోయే కొత్త అనుభవాన్ని గోవిందుతో చెప్పదల్చుకోలేదు. చెప్తే ఏముంది? గోవిందానే!

........ ....... ....

.... .... ........ ....

జూలియో నన్ను మోసం చేయలేదు. నేను వెళ్ళేసరికి హైడ్ పార్క్ వద్ద వున్నాడు. పార్కునిండా జనం వున్నారు.

"ఇక్కడ వద్దు జనం వున్నారు. రీజెంట్ పార్క్‌కు వెళ్దాం." అన్నాడు హైడ్ పార్క్‌లో జనాన్ని చూస్తూ.

"అసలీ పార్కుల్లో ఎందుకు? ఎవ

రన్నా చూస్తే బాగుండదు కదా? మీ గదికి వెళ్దాం" అన్నాను నేను.

జూలియో నవ్వేడు. నవ్వి అపుడు చెప్పేడు.

"అంటే ఈ డ్రగ్స్‌ను గురించి నీకేం తెలియదన్నమాట! ఆ పిల్. ఓపెన్‌గా తీసుకోవాలి. గదిలో కూర్చొని తీసుకొంటే యిల్లు మీద పడ్డట్టు అనుభూతి కలుగుతుంది. క్రష్ట్ ఫీలింగ్ వస్తుంది. కమాన్ లెట్ అజ్ గో టు రీజెంట్ పార్క్."

రీజెంట్ పార్క్‌లో జనం లేరు. జూలియో జేబులోనుంచి రెండు పిల్స్ తీసేడు. ఒకటి నా చేతిలో పెట్టేడు.

"కమాన్ హేవ్ యిట్ మై బోయ్"

కానీ నేను వెంటనే దాన్ని తీసుకోలేకపోయాను. ఏదో భయం బిడియం "యల్‌యస్‌డీ" అని వినటమే కానీ యింతవరకూ చూడలేదు దాన్ని. అది యిప్పుడు నా చేతిలోవుంది. తీసుకొంటే యేమవుతుందో?

జూలియో నా మనోస్థితిని గమనించినట్లున్నాడు.

చేతిలో మాత్రను ఏస్ప్రో వేసుకొన్నట్టు గొంతులో వేసుకొని మింగేసేడు. ధైర్యం చెప్పేడు. ప్రోత్సాహిన్నిస్తూ పూరించాడు.

"ఆఫ్టరాల్. ఆఫ్రికాలో కంటెంట్ ఎంతనుకొన్నావ్ వన్ టెంత్ ఆఫ్ ఎ గ్రెయిన్. యూ నో?"

ఆ పిల్ తీసుకొంటే రాబోయే అనుభూతి ఎలా వుంటుందో తెలుసుకోవాలన్న కోరిక అన్ని భయాలని జయించింది. నా కోరిక వ్యామోహంలోనుంచి జనించింది కాదు. ఉత్సుకతలోనుంచి, అకడమిక్ ఇంటరెస్ట్‌లోనుంచి జనించింది. కనుక నన్ను నిగ్రహించుకోగలనన్న నమ్మకం నాకుంది.

నోట్లో వేసేసుకొన్నాను. అది కడుపులోకి దిగి అబ్జార్బ్ కావటానికి ఓ పది నిమిషాలు పట్టింది.

ఆ తర్వాత—

హఠాత్తుగా లక్ష వోల్టుల విద్యుచ్ఛక్తి నా శరీరంలో ప్రవహించిన అనుభూతి కలిగింది. కూర్చున్నవాడిని కాస్త లేచి నిల్చుని పచార్లు ప్రారంభించాను. అంతరంగమంతా ఏదో గొప్ప వెలుగుతో నిండిపోయినట్లనిపిస్తోంది. పచార్లు చేస్తుంటే భూమికి ఆరు అంగుళాలు ఎత్తుగా నడుస్తున్నానన్న భ్రమ కలిగింది. పది నిమిషాలకు ముందు చూసిన పార్కు ఇప్పుడు చాలా అందంగా, టెక్నికలర్ లెన్సులోనుంచి చూస్తున్నట్లుగా కన్పిస్తోంది.

నా ప్రవర్తనలో ఏదో భేదం నాకే కన్పించసాగింది.

# బానిస

కప్పగంతుల మల్లికార్జునరావు



ఆంధ్రజ్యోతి
సచిత్ర వార పత్రిక

# 'కాన్వెంటు చదువుల వ్యామోహం'

## 'ఆంధ్రజ్యోతి' పాఠకులకు వ్యాసరచన పోటీ!

1947 లో మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత, 1951 లో ఆంధ్ర రాష్ట్రావతరణతో భాషా ప్రయుక్త రాష్ట్రాల అవతరణ ఏర్పడిన పిదప, తమిళనాడులో ద్రవిడ కజగం ఉద్యమం, తమిళ భాషా సంస్కృతుల పునరుజ్జీవనోద్యమంగా విలసిల్లగా, హిందీ రాష్ట్రాలలో రాష్ట్రభాషగా హిందీ ఉద్యమం విశరీతమైన ఉధృతిని సాధించగా, అందరం ఆంగ్ల భాషకు కాలం చెల్లిందని అనుకున్నాం. అయితే మద్రాసులో కొంతమంది హిందీని ప్రతిఘటించడానికి ఆంగ్ల భాషను అడ్డు వేసుకుని పోరాడక పోలేము.

కాని, 1982 నాటికి మన రాష్ట్రంలో, ఇంకా ఇతర రాష్ట్రాలలో పరిస్థితి ఏమిటి? కాన్వెంటు చదువుల పేరిట ఇంగ్లీషు చదువులపై విపరీతమైన వ్యామోహం పెరగటానికి కారణం ఏవిటి? మన రాష్ట్ర ప్రభుత్వం ఒక చెంపను తెలుగును అధికార భాషగా చేయటానికి కృతనిశ్చయాన్ని కనబరుస్తూ ఉండగా-మన మంత్రులు, మన ఆఫీసర్లు, మన ఉద్యోగుల పిల్లలంతా ఎక్కడ ఏ స్కూళ్ళలో చదువుతున్నారు? ఈ కాన్వెంటు చదువుల వ్యామోహం విపరీతంగా పెరగటానికి హేతుబద్ధమైన కారణాలేమైనా ఉన్నాయా?

ఈ విషయమై ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక పాఠకలోకానికి ఒక వ్యాస రచన పోటీని నిర్వహించ నిశ్చయించింది.

**మొదటి బహుమతి రు. 300/-**

**రెండవ బహుమతి రు. 200/-**

వ్యాస రచన పోటీలో పాల్గొనువారు పాటించవలసిన నిబంధనలు :

1. వ్యాసాలు తెలుగు వ్యావహారికంలో సుమారు నాలుగు అర ఠావులకు మించకుండా వుండాలి.
2. ఇది తమ స్వీయ రచన అని, అముద్రితమనీ వ్రాతపూర్వకమైన హామీతో సంతకం చేసి వ్యాసంతోపాటు పంపాలి.
3. కలం పేరుకాక, అసలు పేరు, పూర్తి చిరునామా యివ్వాలి.
4. పోటీకి పంపిన వ్యాసాలు తిప్పి పంపబడవు. స్టాంపులు అంటించిన కవర్లు వ్యాసంతోపాటు పంపనవసరం లేదు.
5. "ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక 1982 దుందుభి ఉగాది వ్యాస రచన పోటీకి" అని కవరుమీద స్పష్టంగా రాయాలి. పోటీలో బహుమతికి యోగ్యమైనవిగా వ్యాసాలను ఎన్నుకునే విషయంలో ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక సంపాదకవర్గ నిర్ణయమే తుది తీర్పు. ఈ విషయమై ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు.
6. బహుమతి పొందిన వ్యాసాలను ఉగాది ప్రత్యేక సంచికలో ప్రచురిస్తాము.

**వ్యాసాలు చేరవలసిన ఆఖరు తేదీ : 28 ఫిబ్రవరి 1982.**

ఎడిటర్,
ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక,
పోస్టు బాక్సు నెం.712, విజయవాడ-520 010 కి వ్రాయాలి.

—ఎడిటర్

"జూలియో నేను నీకు వింతగా కన్పిస్తున్నానా?" అని అడిగాను.

నిజానికి నాకు నేనే అప్పుడు వింతగా కన్పిస్తున్నాను!

"నోనో యూఆర్ పర్‌ఫెక్ట్" అన్నాడు జూలియో.

"వాడిమొహం వాడూ పిల్ తీసుకొన్నాడుగా? వాడు నా ప్రవర్తనను ఏం జడ్జ్ చేయగలడు?" అని అనుకొన్నాను నేను అంతలోనే.

జనంలోకి వెళ్ళి నా ప్రవర్తనను టెస్ట్ చేసుకొంటే?

"అలా బోట్ క్లబ్‌దాకా వెళ్ళొస్తా."

"నోనో. వద్దు. జన సమ్మర్దంలోకి వెళ్ళకు."

"యల్ యస్ డి" పనిచేయటం ప్రారంభించింది. అయినా నన్ను నేను నిగ్రహించుకొంటున్నాను. ఆలోచనల్ని ఎలర్ట్‌గానే వుంచాలని ప్రయత్నిస్తున్నాను. నన్ను నేను 'ఇంట్రాస్పెక్ట్' చేసుకొంటున్నాను.

బోట్‌క్లబ్ దగ్గరికి జూలియో వెళ్ళవద్దనగానే నాకు ఎలాగైనా వెళ్ళితీరాలనే పట్టుదల వచ్చింది. వద్దన్నపని చేయాలన్న మన తత్వం.. చైల్డిష్ మెంటాలిటీ.

"అయినా బోట్ క్లబ్‌కి వెళ్ళి ఏం చేస్తావ్?"

"ఏదన్నా తినాలనిపిస్తోంది."

"వెళ్ళక తప్పదనుకొంటే వెళ్ళు. వెళ్ళినా అక్కడ మనుష్యుల్ని చూడకు. నీ పని చూసుకొని వచ్చెయ్."

మనుష్యుల్ని చూడవద్దన్నాడు గనుక పరిశీలనగా చూడటం ఆరంభించాను.

ఒక చోట ప్రేయసి ప్రియులు కాబోలు మాట్లాడుకొంటున్నారు, నవ్వుకొంటున్నారు చాలా దగ్గరగా కూర్చున్నారు. అప్పుడప్పుడూ ముద్దులు కురిపించుకొంటున్నారు. కాస్సేపు పురుషుడు, కాస్సేపు స్త్రీ- వంతులవారిగా పగలబడి నవ్వుతున్నారు

ఛట్.... ప్రేమ.. ప్రదర్శన.. ఛాష్.

ఆ ముద్దులు.. నవ్వులు.. ఆ మాటలు.. పొర్లాటలు.... ప్రేమ నటన.... ఎగ్జిబిషనిజం. ప్రేమకు ఆ మిథ్యా గౌరవాలు. నవ్వులు, నటనలు వుంటాయా? షూట్ దట్ హిపోక్రసీ!

ఇంకోచోట ఓ కుర్రాడు- ఎనిమిదేళ్లుంటాయి. హాయిగా స్వేచ్ఛగా ఆడుకుంటున్నాడు. ఇసుకలో దొర్లుతున్నాడు. ఈలోగా వాడి తల్లి కేకలు పెట్టసాగింది.

"జానీ. యూ నాటీ బాయ్. ఇసుకలో దొర్లుతావేం? కమాన్ హియర్. నీకు జబ్బు చేస్తుందమ్మా. కారుకింద పడ్తావ్. కమాన్ కమాన్."

ఆమె ఎదుటి కుర్చీలో మొగుడో, ప్రియుడో ఒకడున్నాడు. వాడు అరిచే ఆ తల్లివైపే ఆబగా చూస్తున్నాడు. కుర్రాడు ఆటని వదిలి రాలేదు.

"హాయ్ డార్లింగ్. వాడు నన్ను ఏడిపిస్తున్నాడు. కాస్త వాడిని లాక్కురాలేవూ? ప్లీజ్."

వాడు విలన్‌లా లేచివెళ్ళి కుర్రాడిని రెక్కపట్టుకొని లాక్కొచ్చాడు.

కుర్రాడి స్వతంత్రాన్ని బలవంతంగా హరించేసిన వాడిని జుట్టుపట్టుకొని నడిబజార్లోకి ఈడ్చి తన్నాలనిపించింది నాకు.

జానీని, ఆమె దగ్గరికి తీసుకొంది. బట్టలకు అంటుకొన్న దుమ్ము విదిలించింది. ఏమేమో ప్రేములు వొలకబోసే మాటలు మాట్లాడింది.

ఆమె ప్రవర్తనలో నాకు తనకి కొడుకు పట్లగల ప్రేమను యితరులు గుర్తిస్తున్నారా లేదా అన్న ఆరాటంతప్ప నిజమైన ప్రేమ కన్పించలేదు. నిజంగా కొడుకును ప్రేమిస్తుంటే అతడిస్వేచ్ఛను అరికడ్తుందా?

వెళ్ళి, ఆ తల్లి నిజస్వరూపాన్ని, మనసులోని కుటిల ఆలోచనల్ని కడిగేయాలనిపించింది. నిగ్రహించుకొని ఏదో యింత తిని జూలియోను కల్సుకొన్నాను.

అలా పార్కులో కూర్చోటం మనసును జైల్లో బంధించినట్టే ననిపించింది నాకు. నా మనసుకు ఎన్నెన్నో మైళ్ళు స్వేచ్ఛగా ప్రయాణం చేయాలన్న వుత్సాహంగా వుంది. జూలియోతో నడుద్దాం అన్నాను. అతను నవ్వి లేచాడు.

నడక! నాకు నడుస్తున్న భావన కలగ లేదసలు.

గాలిలో ఈదుతున్న అనుభూతి ఎంత అందంగావుందా ఈత! మార్వలెస్! ఎవరూ నా ఈత నడకను గుర్తిస్తున్నట్లు లేదే?

ట్రఫాల్గర్ స్క్వేర్‌ను చేరుకొన్నాం. దేశదేశాల యాత్రీకులు చేరే చోటు అది.

ఎవడో వచ్చి నా చేతిలో కొన్ని గోధుమ గింజల్ని పెట్టేడు.

మరుక్షణంలో ఎక్కడి నుంచి వచ్చిందో వో పావురం వచ్చి నా అరచేతిమీద ధైర్యంగా నిలబడి ఆ గింజల్ని ముక్కుతో ఏరుకొని తినసాగింది

కెమెరా "క్లిక్"మంది. నా అరచేతిలో గోధుమలు అయిపోయాయి. పావురం ఎగిరిపోయింది. అంతా వో క్షణంలో—

"వొక్క పౌండు యివ్వండి సార్. పావురం మీ అరచేతిలోవున్న మీ ఫొటో పంపుతాను. అడ్రస్ యివ్వండి" ఎవరో


KANTA CHAP

ఫ్యాషన్ ప్రపంచంలో వంద సంవత్సరాలకు పైగా పేరుగాంచిన బొంబే డయింగ్ సూటింగ్స్, షర్టింగ్స్, శారీస్, డ్రెస్ మెటీరియల్స్, బెడ్‌షీట్లు మరియు అన్ని రకముల వస్త్రములకు దర్శించండి.

బొంబే డయింగ్ షోరూమ్

శ్రీ లక్ష్మి కొత్తగూడెం.



ఋణం

వ్యాపారాభివృద్ధి కోసం ఆకర్షణీయమైన షరతులమీద భవనం, వ్యాపారం, షాపులు, భూములు, థియేటర్లు, లిమిటెడ్ కంపెనీలు, పరిశ్రమలు వగైరాలపై రు. 20,000 లేక ఆపైన ఋణం లభించును.

వ్రాయండి లేదా సంప్రదించండి. ఫోన్ : 395126

SUPREME CORPORATION (BANKERS)

-15, "EVEREST" 7th Floor, Near Famous cine laboratory, Tardeo Road, BOMBAY-400 034.

ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో.



చిత్రకళ





స్థాపితం : 1957 ఫోన్ నెం 846 188

మీరు మీ ఇంటి యందుండె తపాలా పాఠములద్వారా చిత్రకళ నేర్చుకొని రెండు సంవత్సరములలో ఉత్తమ చిత్రకారులు కావచ్చును. యావద్భారత దేశము నుండియు విదేశముల నుండియు అనేక మంది మన విద్యాలయములో విద్యార్థులుగా చేరి ఉత్సాహంతో శిక్షణ పొందుచున్నారు.

మీరు కూడా ఈ సులభ పద్ధతులతో చిత్రకళ నభ్యసించుటకు సమ్మతించుచున్నారా? వివరముల కొరకు తొమ్మిది పది పైసల స్టాంపులు పంపండి.

SANTHANU'S CHITRA VIDYALAYAM (J)

179, Singanna Chetty St, Chintadripet, MADRAS-2.

## మల్లెపందిరి

### అగ్నిని కాల్చగలిగినది

రాజ్యభ్రంశో వనేవాసః నష్టాసీతా హతో ద్విజః।
ఈదృశీయం మమాలక్ష్మీ ర్నిర్దహేదపి పావకమ్॥

చూడు లక్ష్మణా– నా దురవస్థ. రాజ్య భ్రంశం, అడవుల్లో తిరగడం, సీతను కోల్పోవడం. తండ్రిలాటి జటాయువు చనిపోవడం– ఇంత దౌర్భాగ్యం ఒక్కసారి ఆవహిస్తే అగ్ని కూడా ఈ దుఃఖంలో కాలిపోవలిసిందే. బూడిద అయిపోవలసిందే అలా కాలుతూ బ్రతుకుతున్నాను- అంటూ ఉన్న రాముడు లోకుల దుఃఖాల తీవ్రత ఎలాంటిదో సామాన్య జనులకు వాల్మీకి మాటల్లో బోధిస్తున్నాడు.

—సౌభరి

వ్యక్తి వచ్చాడు

"ఇదీ వొక బిజినెస్- బోయ్. డోంట్ టేక్ కేర్ ఆఫ్ హిమ్ కమాన్." జూలియో నన్ను లాక్కొని వొకచోటికి తీసికెళ్ళేడు

అక్కడ వో గోడ- ఎత్తైన గోడ—

"ఉయ్ ఆర్ రైటింగ్ ఆన్ యువర్ వాల్."

(మేము మీ గోడపై రాస్తున్నాము) అని రాసివుందా గోడపైన.

అది హిప్పీల స్లోగన్ అని నాకు గుర్తొచ్చింది.

గోడక్రిందుగా వో ఫెన్సింగ్ వుంది. ఆ ఫెన్సింగ్ దగ్గరినుంచి వెళుంటే హఠాత్తుగా రెండు కుక్కలు మమ్మల్ని చూసి అరవసాగేయి.

కుక్కలు ఎంత హఠాత్తుగా అరిచాయో అంత హఠాత్తుగా జూలియోకు కోపం వచ్చింది. ఆవేశంతో అతని శరీరం వూగిపోయింది.

"యూ బిచెస్. స్టాప్ బార్కింగ్" కుక్కల్తో పోట్లాడుతున్నటు పెద్దగా గొంతు చించుకొని అరిచాడు. ఆశ్చర్యపోయాను. అనునయించబోయాను.

"నీకు తెలియదు. జత కుక్కలు యిక్కడ ఎప్పుడూ వంతులు వారీగా వుంటాయి. మనిషికి వ్యతిరేకంగా మరో మనిషి కుక్కలకి శిక్షణనిచ్చి ఉసిగొల్పే ప్రదేశం యిది మనిషి పైకి రాడు. పైకి వచ్చే మనిషి పురోభివృద్ధిని నిరోధించేది ఈ మనిషే. అందుకే ఈ ప్రాంతాన్ని మేము జయిస్తాం. అందుకే మేము ఈ వ్యవస్థకు, కట్టుబాటుకు కుళ్ళిన సామాజిక నీతులకు వ్యతిరేకంగా పోట్లాడుతున్నాం. మనిషి వాక్ స్వాతంత్ర్యాన్ని, ఎక్కడికిపడితే అక్కడికివెళ్ళే స్వేచ్ఛను లైంగిక స్వాతంత్ర్యాన్ని. ఎవరినీ లెక్కచేయని మా ప్రవర్తనను చూసి మాకు వ్యతిరేకంగా అరుస్తోందా కుక్క. మొరిగే ఆ కుక్కను కాల్చిపారేస్తా" పిచ్చెక్కినట్లు ఆవేశంతో అరిచాడు జూలియో.

"ముందుకు నడవండి. కీప్ ఆన్ ది మువ్ బడ్డీస్"

వెనక్కి తిరిగి చూస్తే వో ఆజానుబాహుడి విగ్రహం.

"నువ్వెవరు? హూ ది హెల్ యూ ఆర్?" జూలియో అతనితో వాదించడానికి, అతడిని ఎదిరించడానికి సిద్ధపడ్డాడు.

"నేనెవరో తెల్సుకోవాలని గట్టిగా కోరితే చెప్పటానికి నాకు అభ్యంతరం లేదు బడ్డీ. కానీ గట్టిగా కోరకు. నీకే మంచిది కాదు. నువ్వెవరివో నాకు తెల్సు. ఇతనెవరో నాకు తెలుసు." అంటూ మా ఇద్దరిగోత్ర నామాలువివరంగా చెప్పేడు.

అప్పుడు నాకు తెలిసింది – అతను మామూలు దుస్తుల్లో వున్న పోలీస్ ఆఫీసర్.

"మీ ప్రవర్తనకు ఈ దేశంలో శిక్ష ఏమిటో తెల్సుననుకొంటాను. బట్, నాకు మిమ్మల్ని చూస్తే జాలేస్తున్నది. కీప్ ఆన్ ది మువ్"

నాకు నిజంగానే భయం వేసింది.

బ్రిటన్‌లో ఆంగ్లేయుడు "యల్ యస్ డి" తీసుకొంటే జైల్లో వేస్తారు. అదే విదేశీయుడు అయితే ప్రభుత్వ ఖర్చుమీద అతడిని అతని దేశానికి పంపించేస్తారు. డిపోర్ట్!

నేను నా దేశం తరఫున స్కాలర్‌షిప్పు మీద చదువుకోటానికి ఆ దేశం వచ్చాను వెనక్కి పంపించబడటం అంటే ఎంత అవమానం!

ఆ అవమానం నా వ్యక్తిగతమైనది కాదు.

అది నా దేశానిది, నా జాతిది కాదూ!

నాకు సిగ్గు వేసింది. "సారీ" అన్నాను.

జూలియో అంతటితో ఆగలేదు. ఏదో ఆర్గ్యూ చేయబోయాడు

నేను అతనికి నచ్చచెప్పి నడవమన్నాను.

నడుస్తుండగా జూలియో పైన చెప్పిందే ఆవేశంగా మళ్ళీ మళ్ళీ చెప్పసాగేడు. పోలీస్ ఆఫీసర్ మమ్మల్ని ఫాలో చేస్తూనే వున్నాడు. మధ్య మధ్య "కీప్ ఆన్ ది మువ్ బడ్డీస్" అని హెచ్చరిస్తూనే వున్నాడు.

అతడిని తప్పించుకోటానికి మార్గమధ్యంలోకన్పించిన వో సినిమా థియేటర్ లోకి జూలియోని లాక్కువెళ్ళేను.

అక్కడ 'బీటిల్స్' నటించిన చిత్రం 'లెట్ ఇట్ బీ' నడుస్తోంది. సినిమా విరామం లేకుండా నడుస్తూనే వుంటుంది. ఎప్పుడైనా, ఎక్కడినుంచైనా, ఎన్నిసార్లన్నా చూడవచ్చు. వొకసారి టికెట్టు కొని లోపలికెళ్తే.

బీటిల్స్ ఎవరు? నలుగురు వ్యక్తులు.

"పాప్ సింగింగ్" ద్వారా ఈ నలుగురూ కోట్లు ఆర్జించారు. నలుగురూ స్వయంగా హిప్పీ కల్ట్‌ను గౌరవించేవారు. హిప్పీల కోసం బ్రిటన్‌లో అనేక డిపార్టుమెంటల్ స్టోర్సును స్థాపించి నడుపుతున్నారు.

జూలియోసినిమా హాస్‌లో వున్న అలాంటి ఓ స్టోరుకెళ్ళి రెండు వేళ్ళు చూపించాడు. హిప్పీని అనేదానికి అది సంకేతం వెంటనే అతనికి కావల్సిన దాన్ని వుచితంగా యిచ్చారు స్టోర్సులో.

"అలా స్టోర్సులో వస్తువుల్ని వుచితంగా తీసుకొని బయట అమ్ముకొంటేనో" మధ్యతరగతి భారతీయుడి అనుమానం.

జూలియో నా వేపు చూశాడు అదోవిధంగా.

"యూ నో బోయ్. నేను కోటీశ్వరుడి బిడను. ధనాన్నంతా వదులుకొని యెందుకోసం వచ్చానంటావ్? స్వేచ్ఛ-స్వేచ్ఛ కోసం. నేను అంత నైచ్యానికి దిగజారుతానంటావా? నెవ్వర్."

సినిమా చూశాము. చూస్తుంటే భారత దేశంలోని గొప్ప సంగీత విద్వాంసులు గుర్తుకొచ్చారు. నాకు శాస్త్రీయ కర్నాటక సంగీతం అంటే అమిత యిష్టం. కానీ చాలామంది సంగీత విద్వాంసులకు ఓ జబ్బు వుంది. తాము గొప్పవాళ్ళమన్న భావన. తమ గొప్పతనాన్ని యితరులు గుర్తిస్తున్నారా లేదా అన్న తపన. గుర్తించాలన్న దుగ్ధ, వాళ్ళు పాడుతున్నప్పుడు కూడా నాకు కన్పిస్తుంటుంది.

పాప్ మ్యూజిక్‌లో పెద్ద శ్రావ్యత కన్పించలేదు నాకు కానీ ఆ గాయకుల్లో తాము గొప్పవారిమన్న భావన నాకు కన్పించలేదు సహజంగా పాడేరు. అనవసరపు భేషజాలు వారిలో కన్పించలేదు.

సినిమా చూశాక బయటికొచ్చాను.

"కమాన్ లెటజ్ వాక్."

నడుస్తూ జూలియో ఆవేశంతో మాట్లాడసాగేడు.

జూలియో యాంత్రిక జగత్తునంతా ద్వేషించాడు. రేడియో, టీవీ, సినిమా, క్రేన్, ఆటంబాంబ్, టెలిఫోన్, టెలెక్స్ టెలిగ్రాఫ్, మనిషి చంద్రగ్రమండలంమీద కాలు మోపటం .... అన్నిటినీ ద్వేషించాడు.

"ఈ యంత్రాలున్నాయే-యివి మనిషి స్వాతంత్ర్యాన్ని స్వేచ్ఛను హరించేస్తున్నాయ్ హత్యలు చేయటానికి, రాజకీయ ప్రయోజనాలకోసం కొందరు మనుష్యులు వీటిని వుపయోగించుకొంటున్నారు. అలాంటివారే కొత్త కొత్త యంత్రాలను కనిపెట్టి మనుష్యుల్ని చంపేస్తున్నారు. బానిసల్ని చేస్తున్నారు యంత్రాలకి"

జూలియో వాదన నాకు చిత్రంగా కన్పించింది. వాదనకు దిగేను.


"ఈ యంత్రాలే లేకపోతే, మనిషి, స్కైస్క్రేపర్స్‌ను కట్టగలడా? ప్రపంచం యింత దగ్గరయేదా? జీవితానికి ఈ వేగం వచ్చేదా?"

"వేగంగా వెళ్ళటం సుహృద్భావ యాత్రకయితే మంచిదే కానీ, మనిషిని చంపటానికికూడా ఈ వేగం వుపయోగపడ్తున్నదికదా! సో-కండెం దిస్ స్పీడ్."

"టెక్నాలజీ, మెకానికల్ ఎడ్వాన్స్‌మెంట్ లేకపోతే ప్రపంచం యింత అందంగా, నాగరికంగా...."

"అందం ....నాగరికత ...." జూలియో పగలబడి నవ్వేడు.

"ఈజిప్టులో పిరమిడ్స్, ఇండియాలో సింధు నాగరికత, తాజ్‌మహల్ కట్టినప్పుడు ఈ యంత్రాలెక్కడివి? యంత్రాలవల్ల మనిషి మెకానికల్ అయిపోయాడు సృజన చచ్చింది ఆలోచించలేకపోతున్నాడు. అసలైన అందాన్ని




ఆస్వాదించలేకపోతున్నాడు. కంప్యూటర్లు, పిరమిడ్స్‌ని, తాజ్‌మహల్‌ని కట్టగలవా? నెవ్వర్. అసలు మనిషి గొప్పా? మనుష్యులు తయారుచేసిన కంప్యూటర్లు గొప్పా?"

"మనిషే గొప్ప. మనిషికి స్వేచ్ఛాస్వాతంత్ర్యాలు అవసరమే.

కానీ వాటిమీద ప్రేమతో యంత్ర నాగరికతను, వైజ్ఞానిక ప్రగతిని హోల్‌మొత్తంగా ద్వేషించటం సబబా? అసలు మనిషికి, యంత్రానికి స్పర్ధ ఎక్కడుంది? సామరస్యపూర్వక దృష్టితో ఎందుకు ఆలోచించడు అతను?"

వాదించుకొన్నాం. దాదాపు ఇరవైమైళ్ళు, ఇరవైనాలుగు గంటలసేపు నిద్రాహారాలు లేకుండా తిరిగేము చివరికి తిరిగి రూంచేరి నేలమీద అలాగే వాలిపోయాను.

* * *

నిద్రనుంచి లేచేసరికి శరీరమంతా



ఎముకలగుట్టలా అన్పించింది. ఏ కీలు కాకీలు వూడిపోయినట్లు. శరీరాన్ని ఎవరో గట్టిగా నొక్కేస్తున్నట్లు బాధ. ఆ బాధ భరించలేననిపించింది.

మరో పిల్ తీసుకొంటే?

మనసుకీ శరీరానికి ఎంత హాయి? భ్రమల్లో తేలటం ఎంత తీపి?

కానీ ఆ తర్వాత?

టెమ్ప్టేషన్‌ను నిగ్రహించుకొన్నాను— అతి కష్టంమీద.

యంత్రానికి లాగానే మనిషి శక్తికీ కొంత హార్స్ పవర్ వుంటుంది. ఆ పవర్‌కి మించిన శక్తిని శరీరంలోకి ప్రవేశపెడ్తే మొదట్లో హాయిగా వుండవచ్చు. కానీ శరీరం తట్టుకోగలదా? పిల్ ఆ :నినే చేసింది.

గోవిందు నా స్థితి చూసి చివాట్లు వేసేడు.

ఆ డ్రగ్ ఎఫెక్ట్ పోయి మామూలు మనిషిని కావటానికి మూడు రోజులు పట్టింది. ఆ సాయంకాలం జూలియో గదికి వెళ్ళేను.

'వెలుగు కావాలి' అన్న అర్థం వచ్చే ఇంగ్లీషు పాట అతని గదిలోనుంచి విన్పిస్తోంది. ఆ పాట 'Hair' సినిమాలోది. మనిషి అంతరాత్మ వెలుగుతో నిండాలన్న సింబాలిజమ్ వుంది ఆ పాటలో.

## నాడు - నేడు

నాటి ప్రబంధకవిది సెక్సురే దృష్టి
నేటి ప్రపంచకవిది ఎక్స్‌రే దృష్టి
కండలలో పండిన లావణ్యం నాడు
వర్ణనీయం
గుండెలలో పొంగిన లావా నేడు
చర్చనీయం

—నరాల రామారెడ్డి

మార్జువానా పీలుస్తున్నాడు జూలియో. అతనివెంట యింకో స్నేహితురాలు ఉంది.

"కమాన్ బోయ్. దిస్ యీజ్ ఎ న్యూ ఎక్స్‌పీరియన్స్." అంటూ సిగరెట్టు నాకు అందించాడు. నేను తీసుకోలేదు.

"మిస్టర్ జూలియో, ఆర్ యూ ఎడిక్టెడ్ టు డ్రగ్స్? వై?"

"వై.... వై? నాకు అన్ని అనుభవాలున్నాయి తాగుడు, రాత్రి జీవితం, నగ్నజీవితం, – ఐహేవ్ ఎవ్వెరిథింగ్. బట్ ఐ వాంట్ స్టిల్ సంథింగ్. మరణం తర్వాత జీవితం ఎలావుంటుంది? ఐ వాంట్ టు ఎక్స్‌పీరియన్స్ యిట్.."

ఇరవయ్యేళ్ళ జూలియో భౌతిక అనుభవాలన్నీ అయిపోయాయట. మరణం తర్వాత జీవితానుభవం కావాలిట ఏ కల్చర్ యిలాంటి వింత ఆలోచనల్ని పెంచుతోంది? సంస్కృతీ విపర్యయం?

"కానీ మిస్టర్ జూలియో, యంత్రాలతో అన్ని బంధాలు స్వేచ్ఛకు అడ్డంకి అని భావిస్తూ, ఈ డ్రగ్‌కి బానిసలై స్వేచ్ఛా స్వాతంత్ర్యాన్ని కోలుపోవటం వివేకమా?"

జూలియో మాట్లాడలేదు. పక్క ఆమె నుంచి సిగరెట్ లాక్కొని నోట్లో పెట్టుకొని గబగబా నాలుగు పఫ్‌లు లాగేడు. నిషా నషాళానికి అంటినట్లుంది.

మత్తుగా అతని కళ్ళు మూతలుపడసాగేయి.

"వెలుగు కావాలి" మెల్లగా ఆ పాట హమ్‌చేస్తూ స్నేహితురాలిమీద వాలిపోయాడు జూలియో.

"ఫ్రమ్ హెల్ టు హెవెన్" అని ఆమె కూనిరాగాలు తీసింది.

నేను అక్కడినుంచి వచ్చేస్తూ "వీళ్ళ అంతరాత్మలకు నిజమైన వెలుగు గోచరించే దెప్పుడో" అనుకొన్నాను.

